క్లుప్తంగా

పకడ్బందీగా కుల గణన సర్వే

కొలిమిగుండ్ల: మండలంలో కుల గణన సర్వే పకడ్బందీగా చేపట్టాలని సూపరింటెండ్ ప్రసాద రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతు గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేపడు తున్నారన్నారు. 16 సచివాలయాల పరిధిలో 16,760 కుటుంబాలకు గాను 50,873 మంది జనాభా ఉన్నారన్నారు. రెండు రోజుల్లో 466 కుటుంబాలకు గాను 967 మంది సభ్యుల సర్వే పూర్తి జరిగిందన్నారు.

రామాలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు

కొలిమిగుండ్ల: అయోధ్య రామమందిరంలో ఈనెల 22న బాలరాముడి విగ్రహా ప్రతిష్టను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా రామాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొలిమిగుండ్ల, తిమ్మనాయినపేట, అంకిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో ఉదయం నుంచే స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,గ్రామోత్సవాలు నిర్వహించనున్నారు. బాలరాముడి విగ్రహా ప్రతిష్ట సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. అయోధ్య అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేయడంతో అదే రోజు ప్రతి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



రూ. 10 వేలు అందజేస్తున్న దృశ్యం

బనగానపల్లె : పట్టణంలోని కొండపేటకు చెందిన వడ్డె శ్రీనివాసులు(44) శనివారం మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10వేల నగదును మార్కెట్ యార్డు చైర్మన్ దీవెనమ్మ, భూసుముక్కల సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఈసారి యల్లయ్య, కృష్ణ, నీలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

కోవెలకుంట్ల: మండలంలోని వెలగటూరు గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటరెడ్డి తెలిపారు. ఈ నెల 14వ తేదీన వెలగటూరుకు చెందిన శివనాగిరెడ్డి రోడ్డు దాటుతుండగా ఉయ్యాలవాడకు చెందిన సంజయ్‌గాంధీ కోవెలకుంట్ల వైపు నుంచి బైక్‌పై వెళ్తూ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివనాగిరెడ్డికి గాయాలు కాగా కోవెలకుంట్లలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. క్షతగాత్రుడి కుమారుడు వీర ప్రసాద్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలి



కర్నూలుకు వెళ్తున్న వాల్మీకులు

బేతంచెర్ల: విద్య, ఉపాధి రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్న వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని వాల్మీకి యువసేన మండల గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు నాగరాజు అన్నారు. శనివారం కర్నూలులో ఏపీ వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే యువజన ర్యాలీకి ఉదయం ఆయా గ్రామాల నుంచి వాల్మీకి సోదరులు భారీగా తరలి వెళ్లారు. ఇప్పటికైనా వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వాల్మీకి యువసేన నాయకులు నాగేశ్వరరావు, చంద్ర, మధు కుమార్, మద్దయ్య, బాలరాజు, మారుతి నాయుడు , భూపాలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

డోన్ టౌన్ : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు మంచి సంబంధాలు ఏర్పాడుతాయని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో భాగంగా శనివారం పట్టణ సమీపంలోని కోట్ల స్టేడియంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. పాతపేట జట్టు, పోచా ప్రభాకర్ రెడ్డి కాలనీ జట్లకు మధ్య పోటీ జరిగింది. కార్యక్రమంలో మండల వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, నారాయణ, నాగరాజు, లక్ష్మీప్రభావతి, సుజాత, రేణుక, హుస్సేన్‌బాను, సిబ్బంది పాల్గొన్నారు.

22న శ్రీరామ శోభాయాత్ర

బేతంచెర్ల: అయోధ్యలో శ్రీరామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా పట్టణంలో ఈనెల 22న శ్రీరామ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు హుసేన్ రెడ్డి, జయరామిరెడ్డి, రమణ, రవి తెలిపారు. శనివారం పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణంలో భజన కృష్ణయ్య ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం నుంచి పాతబస్టాండు, కొత్తబస్టాండు, హనుమాన్ నగర్, సంజీవనగర్, రైల్వే గేట్, దుర్గాపేట, బోయపేట మీదుగా ఆంజనేయ స్వామి ఆలయం వరకు శోభా యాత్ర కొనసాగుతుందన్నారు.

ప్రభుత్వ భవనాలు ముస్తాబు!

- రూ. 18.77 కోట్లతో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, షెప్పర్డ్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణం
- నేడు ప్రారంభించనున్న మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, సీదిరి అప్పలరాజు



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రం

ప్యాపిలి: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరువతో మోడల్ నియోజకవర్గంగా డోన్ అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వ భవనాలు, విశాలమైన రోడ్లతో మండల కేంద్రాలతోపాటు గ్రామాలు కళకళలాడుతున్నాయి. జిల్లా కేంద్రాలకే పరిమియయ్యే వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, షెప్పర్డ్ ట్రైనింగ్ సెంటర్ సైతం ప్యాపిలి మండలంలో వెలిశాయి. ఈ మేరకు మండల పరిధిలోని హుసేనాపురంలో రూ. 18,77,59,000 నిర్మించిన ఈ భవనాలు ప్రారంభానికి ముస్తాబయ్యాయి. ఆదివారం ఈ భవనాలను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పశుసంవర్ధకశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ ప్రారంభించనున్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ నియోజకవర్గంలో శాశ్వత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. నియోజకవర్గానికే తలమానికంగా ఉండాల్సిన భవనాలు మారుమూల గ్రామమైన హుసేనాపురంలో నిర్మించి అభివృద్ధి వికేంద్రీకరణ అంటే ఏమిటో చూపిస్తున్నారు. హుసేనాపురంలో రూ. 11,11,24,000 లతో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల భవనం, బాలురు, బాలికలకు వేర్వేరు వసతి గృహాలు నిర్మించారు. వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన తరగతి గదులు నిర్మించారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా నిర్మించిన వసతి గృహాలు కూడా అత్యంత విశాలంగా, ఆధునిక సౌకర్యాలతో నిర్మించారు. ఇదే ప్రాంగణంలో కోళ్ల ఫారం, పాట్టేళ్ల ఫారం నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికే హుసేనాపురం ఉన్నత పాఠశాలలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ భవనాలు ప్రారంభమైన వెంటనే కళాశాలను ఇక్కడే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంగణానికి కొద్ది దూరంలో రూ.7,66,35,000లతో గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రం, శిక్షణ కేంద్రానికి హాజరయ్యే రైతులకు వసతిగృహం నిర్మించారు. అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ భవనాలు యూరోప్ దేశాల్లో కనిపించే భవనాలను తలపిస్తున్నాయి. వ్యవసాయానికి అనుసంధానంగా ఉన్న పశుసంవర్ధకశాఖను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రాంతంలో గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రం నిర్మించింది. గొర్రెల పెంపకంలో మెలకువలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధుల బారిన పడిన గొర్రెల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణానికి తగ్గట్టు వాటి నిర్వహణ ఏవిధంగా ఉండాలన్న అంశాలపై ఈ శిక్షణ కేంద్రంలో రైతులకు శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పొట్టేళ్ల పెంపకందారులకు ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో రూ. 18.77 కోట్లతో నిర్మించిన వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రాన్ని ఆదివారం పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజుతో కలసి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించనున్నట్లు జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉదయం 9–30 గంటలకు జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల



బాలుర వసతి గృహం



బాలికల వసతి గృహం

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు



ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న నాయకులు

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలి, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో నాగయకులు జగన్ మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సత్యం రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వారు పర్యటించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వారు ఇంటింటికి వెళ్లి వివరించారు. గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు తేడా గమనించాలన్నారు. సంక్షేమ పథకాలు గ్రామ సచివాలయాల ద్వారా ఇంటి వద్దకు చేర్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందని, మరోమారు వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు గూని నాగరాజు, సురేంద్రనాథ్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, బలరాముడు, మోహన్‌రెడ్డి, మాబాషా, దస్తగిరి, సుబ్బుడు, మురళీ,జె ల్ల శ్రీను పాల్గొన్నారు.

అంగన్‌వాడీల రాస్తారోకో

డోన్ టౌన్ : జీతాలు పెంచాలంటూ గత 40 రోజుల క్రితం నిరసనలు చేపట్టిన అంగన్‌వాడీలు శనివారం రోడ్డుపై బైఠాయించి రాస్తరోకో నిర్వహించారు. సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని గుత్తిరోడ్డులో ధర్నా చేపట్టగా, కర్నూల్ రోడ్డు వైపు ఉన్న ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. రాస్తారోకోతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.

అభివృద్ధికి సహకరిస్తే ప్రజలు హర్షిస్తారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్యాపిలి: తెలుగుదేశం పార్టీ నాయకులు చవకబారు విమర్శలు మానుకుని అభివృద్ధికి సహకరిస్తే ప్రజలు కూడా హర్షిస్తారని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, ఉపసర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అంకితభావంతో డోన్‌ను ఆదర్శ నియోజకవర్గంలా తీర్చిదిద్దుతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో రెండు సంవత్సరాలు కోవిడ్ లాక్‌డౌన్‌లో గడిచిపోయిందన్నారు. అయినప్పటికీ డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత మంత్రి బుగ్గనకే దక్కుతుందన్నారు. మండల కేంద్రం ప్యాపిలిలో కోట్లాది రూపాయలు వెచ్చించి చేపట్టిన రహదారి విస్తరణ, షాదీఖానా, ఆర్టీసీ బస్టాండ్, ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆధునీకరణ పనులు టీడీపీ నాయకులకు కనిపించకపోవడం సిగ్గుచేటన్నారు. ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో పార్కు, పట్టు పరిశ్రమ భవనంలో కుట్టు శిక్షణ కేంద్రం వంటి కార్యక్రమాలను ఒకసారి టీడీపీ నాయకులు పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, ఎంపీటీసీ మధు, వెంకటనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజామురళి, శ్రీనివాసరెడ్డి, పర్వతం మధు, బషీర్, కొండయ్య, మస్తాన్ ఖాన్, బోరెడ్డి రఘు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ల విడుదల



బ్యానర్‌ను ప్రదర్శిస్తున్న మంత్రి బుగ్గన

డోన్ : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తన స్వగృహంలో శనివారం పోస్టర్లతో పాటు బ్యానర్‌లను విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ ప్రతియేటా మొక్కుబడిగా రహదారి భద్రతావారోత్సవాలు జరుపుకోకుండా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు వాహన చోదకులు తగిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు కార్యక్రమంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, సీఐ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి పాటుపడాలి



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న జడ్జి తంగమణి

డోన్ టౌన్ : స్వచ్ఛంధ సంస్థలు, సామాజిక కార్యకర్తలు సమాజాభివృద్ధికి పాటుపడాలని మండల లీగల్ సర్వీసు కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి తంగమణి సూచించారు. స్థానిక సబ్ కోర్టులో శనివారం నక్కల మిట్ట శ్రీనివాస్‌కు చెందిన జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. గత 20 సంవత్సరాలుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనేక పోరాటాలు చేసి బీసీ అభ్యున్నతికి,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.

సన్మానం : సీనియర్ సివిల్ జడ్జి తంగమణిని బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ ఏఈ నాగరాజు, శ్రీరామకృష్ణ మిషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ముంతాజ్‌ల ఆధ్వర్యంలో సత్కరించారు. నక్కలమిట్ట జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ అనంతరం ఆమెకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా పూలే దంపతుల చిత్ర పటాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మస్తానయ్య, లక్ష్మీదేవి, ధనుంజయ, సుజాత, సాలే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బుగ్గన సుడిగాలి పర్యటన



గుండాలలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి గర్భగుడి పనులను పరిశీలిస్తున్న మంత్రి



గాలి గోపురం పనులను గ్రామస్తులతో కలిసి పరిశీలిస్తున్న మంత్రి

డోన్ : రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం సాయంత్రం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించేందుకు సుడిగాలి పర్యటన చేపట్టారు. పట్టణంలోని రుద్రాక్ష గుట్ట వద్ద రూ.40 కోట్లతో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం, బీసీ బాలుర, బాలికల వసతి గృహం నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం వెంకటాపురం గ్రామం తుమ్మల చెరువు వద్ద రూ.3కోట్ల చేపట్టిన పర్యాటక కేంద్రం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పురోగతిపై ఆరా తీశారు. అదేవిధంగా ఎస్.గుండాల గ్రామంలో రూ.4కోట్లతో చేపట్టిన ప్రసిద్ధ శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయం పునరుద్ధరణ పనులు, రూ.2.26కోట్లతో చేపట్టిన గాలి గోపురం పనులు పరిశీలించారు. రూ.3కోట్లతో చేపట్టిన టీటీడీ కల్యాణ మండపం నిర్మాణం పనులను మంత్రి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి వెంట మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొట్రాయి తిరుమలరెడ్డి, సర్పంచ్ అలంకొండ తేజోమణి, వైఎస్సార్‌సీపీ నాయకులు గిడ్డారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు



క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలు శనివారం ముగిశాయి. ఎంపీడీఓ వెంగన్న, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, కోకో పోటీలను ప్రారంభించారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఈ సందర్భంగా చలంరెడ్డి క్రీడాకారులకు సూచించారు. పురుషులు, యువతుల విభాగాల్లో హోరా హోరీగా ఫైనల్ పోటీలు సాగాయి. పురుషుల విభాగంలో క్రికెట్, బ్యాడ్మింటన్‌లో బేతంచెర్ల, కబడ్డీ ఆర్ఎస్ రంగాపురం, వాలీబాల్ ముద్దవరం, కోకో యంబాయి జట్లు విజేతలుగా నిలిచాయి. యువతుల విభాగంలో క్రికెట్, కోకో, వాలీబాల్ కొలుములపల్లె, కబడ్డీ ముద్దవరం , బ్యాడ్మింటన్‌లో ఆర్‌కొత్తపల్లె జట్లు గెలుపొందాయని ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల స్పోర్ట్స్ మండల కోర్డినేటర్ వెంకట్ నాయక్ తెలిపారు.

22న పట్టాభిరాముడి విగ్రహ ప్రతిష్ట



ముస్తాబవుతున్న పట్టాభిరాముడి విగ్రహం

కొలిమిగుండ్ల: కోర్నపల్లె సమీపంలోని గుండం ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో నిర్మిస్తున్న పట్టాభిరామాలయంలో విగ్రహా ప్రతిష్టకు ఆలయ కమిటీ పెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు. దాతల సహకారంతో రూ.కోటి రూపాయలకుపైగా వ్యయంతో ఆళ్లగడ్డకు చెందిన ప్రముఖ శిల్పకళాకారుల ఆధ్వర్యంలో అద్భుత శిల్పకళ సంపదతో ఆలయం నిర్మాణం జరుగుతుంది. ఈనెల 22న అయోధ్య రామమందిరంలో బాలరాముడు కొలువుదీరే ముహుర్త సమయానికే ఇక్కడ పట్టాభిరాముడి విగ్రహాన్ని ప్రతిష్ట చేయనున్నారు. సాధారణంగా రామాలయంలో రాముడు, సీత, లక్ష్మణ, హనుమ సమేతంగా కొలువై కనిపిస్తారు. అయితే ఎక్కడా లేని విధంగా ఏకశిలపై భరత, శత్రుఘ్నులు, విఘ్నేశ్వరుడు, ఈశ్వరుడు, నారదుడు, వశిష్టుడితో పాటు మొత్తం 11 మంది దేవతామూర్తులు కొలువై ఉండటం ఈ ఆలయ ప్రత్యేకత. ఇంత మంది దేవతా మూర్తులు కొలువై ఉండే ఆలయాలు చాలా అరుదుగా ఉంటాయని ఆలయ కమిటీ పెద్దలు భావిస్తున్నారు. ఆలయ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

డోన్ టౌన్ : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు మంచి సంబంధాలు ఏర్పాడుతాయని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో భాగంగా శనివారం పట్టణ సమీపంలోని కోట్ల స్టేడియంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. పాతపేట జట్టు, పోచా ప్రభాకర్ రెడ్డి కాలనీ జట్లకు మధ్య పోటీ జరిగింది. కార్యక్రమంలో మండల వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, నారాయణ, నాగరాజు, లక్ష్మీప్రభావతి, సుజాత, రేణుక, హుస్సేన్‌బాను, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



పంచమపేట కాలనీలో లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని సచివాలయం–2 పరిధిలోని పంచమపేట కాలనీలో శనివారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ దీవెనమ్మ, జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, పట్టణ సర్పంచ్ ఈసారి యల్లమ్మలతో కలిసి ఎమ్మెల్యే కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఎస్సీ కాలనీ ప్రజలు అడుగడుగునా పూలతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో సంక్షేమ పథకాలు ఏ ఒక్కరికి అందేవికావన్నారు. పింఛన్, రేషన్‌కార్డు, ఇళ్ల తదితర పథకాలు టీడీపీ నాయకుల అండదండలు ఉండేవారికే మంజూరయ్యాయన్నారు. సీఎం వైఎస్ జగన్ ఇస్తున్న సంక్షేమ పథకాలను తీవ్రంగా విమర్శించిన టీడీపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రస్తుతం మాట మార్చుతూ మేం కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడుతో పాటు ఆ పార్టీ నాయకులు చేస్తున్న మోసపూరిత హామీలు, వాగ్దానాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ఇక్కడి టీడీపీ నాయకులకు కనిపించడం లేదన్నారు. తాము పేదల కోసం చేయు ప్రతి పనినీ కోర్టు ద్వారా అడ్డుకోవడమే ఇక్కడి టీడీపీ నాయకుల లక్ష్యంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజా సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు మళ్లీ కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, ఈఓ ఖలీల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు జీటి వెంట్రామిరెడ్డి, రామసుబ్బారెడ్డి ప్రతాప్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, రామలింగారెడ్డి, నారాయణరెడ్డి, రాజారెడ్డి, జగదీశ్వరరెడ్డి, యూనుస్, సురేష్, పెద్దన్న, శ్రీనివాసులు, స్థానిక వైఎస్సార్‌సీపీ బూత్‌కన్వీనర్లు, గృహ సారథులు మట్టాదస్తగిరి, పిడతల తిరుమయ్య, ఎస్ రామాంజనేయులు, నాగమయ్య, ఎస్ చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

డోన్ టౌన్ : రెండు రోజుల క్రితం మండలంలోని చిన్నమల్కాపురం గ్రామంలో రోడ్డు ప్రమాదం కారణంగా గుర్తు తెలియనివ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడు మద్దిలేటి స్వామి పరిసరాల్లో యాచించుకుంటూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా రూరల్ పోలీసుల సమాచారంతో ద్రోణాచలం సేవా సమితి ఆత్మబంధు సైనికుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శనివారం అనాథ యాచకుడి మృతు దేహానికి హిందూ సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. 90వ అంత్యక్రియలు నిర్వహించాలమని సభ్యులు షాదిఖానా రాజు,పానీపూరి మురళి,తాహెర్‌బాషా,బాలాజీ,మస్తాన్‌లు తెలిపారు. ఈ అంత్యక్రియలకు లెక్చరర్ చంద్రశేఖర్, కొచ్చెర్వు శ్రీను, రాజయ్యగౌడ్ ఆర్థిక సాయం చేశారన్నారు.

తాత్కాల్ ఫీజుతో ఓపెన్ స్కూల్ ప్రవేశాలు

బేతంచెర్ల: ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూలు అడ్మిషన్స్ తత్కాల్ ఫీజుతో చేరవచ్చని భాగ్యోదయ హైస్కూలు చైర్మన్ నాగలక్ష్మి దేవి శనివారం తెలిపారు. ఓపన్ స్కూలు ద్వారా 10వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు రూ.1,000 తత్కాల్ ఫీజుతో ఈనెల 30 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.